# పదరంగం 349

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ✻ | ✻ | 1 | | 2 | | 3 | ✻ | ✻ |
| ✻ | ✻ | | ✻ | | ✻ | | ✻ | ✻ |
| 4 | | ✻ | 5 | | | ✻ | 6 | 7 |
| | ✻ | 8 | ✻ | | ✻ | 9 | ✻ | |
| 10 | | | | ✻ | 11 | | | |
| | ✻ | | ✻ | 12 | ✻ | | ✻ | |
| 13 | | ✻ | 14 | | | ✻ | 15 | |
| ✻ | ✻ | 16 | ✻ | | ✻ | 17 | ✻ | ✻ |
| ✻ | ✻ | 18 | | | | | ✻ | ✻ |

### ఆధారాలు

**అడ్డం**

1. రంగుల్లో పాత క్లాసిక్ చిత్రం (5)
4. ప్రాణరహిత దేహం (2)
5. మక్కాతోడి పుణ్యస్థలి (3)
6. కందమూలాలు అంటే ప్రధానంగా అందులో ఇదే (2)
10. సీతమ్మ జాడ తెల్పిన పక్షి (4)
11. పప్పుదినుసులు (4)
13. ఇది కుదిరితేగానీ నిష్ఠ కుదరదు (2)
14. యార్లగడ్డ వారి సంచలన నవల (3)
15. భూమి (2)
18. పద్నాలుగు అడ్డానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి ప్రకటించినందునే సాహిత్యలోకంలో కొంత ఇవి చెలరేగాయి (5)

**నిలువు**

1. కుంతికి సవితి (2)
2. పెద్దక్క అనే అర్థం వచ్చే శరత్ నవల (4)
3. తలక్రిందయిన ఇంగ్లీష్ ద్వారం (2)
4. నూరేండ్ల పుట్టినరోజు (5)
7. రోజు అంటే ఈ రెండూ కలిసే (5)
8. కృష్ణార్జున యుద్ధానికి ప్రధాన కారకుడు (3)
9. ప్రతిన వంటిదే (3)
12. మానని పుండు కలిగించేది తలక్రిందయింది (4)
16. సంపదకు తవ్వే చోటు (2)
17. చర్మము (2)

నిర్వహణ: సుధామ

## పదరంగం - 347 కరెక్టుగా రాసినవారు

1.ఎం.విష్ణువర్ధన్‌రెడ్డ, ఎం.అంజయ్య, గంభీరావుపేట; 2. కె.సుధాదేవి, చీరాల; 3. కె.జె.మార్గరెట్‌పద్మాకర్, గుత్తి; 4. వి.వి.సత్యనారాయణశెట్టి, తిరుపతి; 5. ఎస్.తేజశ్రీ, ఎస్.ఎల్.రమేష్, మదానపల్లె; 6. ఎస్.శ్రీనివాసరావు, ఎమ్మిగనూరు; 7. ఎల్.ఎన్.వి.హేమంత్‌కుమార్, కాకినాడ; 8. టి.విజయచందర్, అభి, చెన్నూరు; 9. పి.కృష్ణమూర్తి, హైదరాబాద్; 10. ఎం.ఎం.ఎ.బేగ్, లక్సెట్టిపేట; 11. జి.బలరామశాస్త్రి, శక్తిసాయినగర్; 12. ఎ.సంజీవశర్మ, అనంతపురం; 13.జి.రాంమోహన్, తిరుపతి; 14.కె.పావని, తుని; 15.ఎస్.త్రివిక్రమరావు, పిఠాపురం; 16. ఎ.పురుషోత్తమరావు, పాలకొల్లు; 17. పి.విజయలక్ష్మి, హైదరాబాద్; 18.ఎన్.మురళీకృష్ణ, మహబూబాబాద్; 19.ఎస్.కృపానందరావు, భీమవరం; 20.సిహెచ్.దుర్గాకుమార్, మచిలీపట్నం

## పదరంగం - 348 సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ✻ | 1 క | 2 ల | హా | 3 భో | జ | 4 ను | డు | ✻ |
| ✻ | ✻ | ద్దె | ✻ | జ | ✻ | వ్వు | ✻ | 5 వి |
| 6 వి | ష్ | ✻ | 7 వి | రా | ళం | ✻ | 8 భూ | తం |
| జ | ✻ | ✻ | ✻ | జు | ✻ | 9 మే | ✻ | డ |
| 10 య | దు | 11 వం | శం | ✻ | 12 డు | ను | మ | వా |
| వి | ✻ | ద | ✻ | 13 విం | ✻ | ✻ | ✻ | ద |
| 14 లా | స్ | ✻ | 15 మొ | టి | మ | ✻ | 16 వా | ము |
| సం | ✻ | 17 దూ | ✻ | నా | ✻ | 18 సీ | ✻ | ✻ |
| ✻ | 19 త | ల | స | రి | ఆ | దా | యం | ✻ |

## ఓర్పు

గురువు గంభీరమైన మార్మికావస్థలోకి పోయాడు. పిచ్చివాడిగా జమకట్టి అతన్ని శరణాలయంలో చేర్చారు. అది తెలుసుకున్న అతని శిష్యులు నిర్ఘాంతపోయి చూడటానికొచ్చారు. వారిని చూసి, మీరెవరు అని గురువు అడిగాడు. మేము మిమ్మల్ని గుడ్డిగా ప్రేమించి మిమ్మల్నే అనుసరించే విధేయులం అని వారన్నారు. అలాగా అని, గురువు వారి మీదికి రాళ్లు విసరటం మొదలుపెట్టాడు.



వాళ్లంతా ఏడుస్తూ భయంతో పరిగెట్టారు.

గురువు గట్టిగా అరిచాడు. మీరే అన్నట్టున్నారు- నన్ను ప్రేమిస్తున్నామని. ఒకటి రెండు రాళ్లనే భరించలేక పరిగెడుతున్నారు. మీ గుడ్డిప్రేమ ఏమయింది. మీ ప్రేమంతా ఆ కొద్ది రాళ్లతో ఎగిరిపోయిందా? మీరు నన్ను నిజంగా ప్రేమించి ఉంటే కాస్తంత సహనంతో ఆ రాళ్లని ఓర్చుకుని ఉండేవారు.

- ముకుంద రామారావు (ఆధ్యాత్మికం కథ ఆధారంగా)



# వీధిపోటుకు ప్రత్యామ్నాయం!

## వాస్తువార్త

వాస్తువిద్వాన్ దంతూరి పండరీనాథ్



**సీతారామారావు - నల్లకుంట**

ప్రశ్న: మా ఇంటికి తూర్పు ఆగ్నేయ వీధిపోటు వుంది. చాలా ఇబ్బందులొస్తున్నాయి. వీటికి కారణం ఈ వీధిపోటేనని అంటున్నారు. ఇప్పుడు కట్టిన ఇంటిని కాని, వీధిని కానీ ఏమీ చేసే పరిస్థితి లేదు. దీనికి పరిష్కారం లేదా? మేం ఇలా కష్టాలు పడుతూనే వుండాలా? ఈ కష్టాలకు కారణం తూర్పు ఆగ్నేయం వీధిపోటేనంటారా? ఎటూ పాలుపోవడం లేదు. మీ సలహా ఏమిటి?

జవాబు: మీరు మీ ఇంటి ప్లాన్ పంపించలేదు. తూర్పు ఆగ్నేయ వీధిపోటు వున్నప్పుడు మనస్తాపం, చోరభయం, వృధా వ్యయం, అగ్ని భయం మొదలయిన చెడు ఫలితాలకు ఎక్కువ అవకాశం ఉంటుంది. సాధారణంగా వీధిపోటును తప్పించి ఇల్లు కట్టుకోవాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కట్టేసుకున్నారు కనక ఇప్పుడు అవకాశం లేదు. కాబట్టి చింతించే అవసరం లేదు. వీధిపోటు సాంద్రత తగ్గించే ప్రత్యామ్నాయ పద్ధతులున్నాయి. వ్యక్తిగతం సంప్రదించండి.

### సింహద్వారాం ఎటు?

**రామకృష్ణ - సిద్ధిపేట**

ప్రశ్న: నా పేరు మీద మా ఇంటికి ఎటువైపు వాస్తు ప్రకారంగా తలుపు పెట్టుకుంటే మంచిది?

జవాబు: మీ వ్యవహారనామ రీత్యా మీకు 'ఉత్తర సింహ ద్వారం'గానీ 'ఉత్తర ఈశాన్య సింహద్వారం' గానీ యోగిస్తుంది. అద్దెఇల్లు అయినా, అపార్ట్‌మెంట్ అయినా, పోర్షన్ అయినా ఉత్తరం లేదా ఉత్తర ఈశాన్యంలో ప్రధాన ద్వారం వుండేటట్లు చూసుకోవటం వలన మీకు మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది.

### ఆ ఇంటిని కొనొచ్చా?

**సుధాకర్‌శెట్టి - పెబ్బేరు**

ప్రశ్న: షాపుకు ఉత్తరాన 30 ఫీట్ల రోడ్డు ఉంది. ఆ షాపుకు ఎదురుగా 15 ఫీట్ల ఉత్తర వాయువ్య వీధిపోటు ఉంది. ఇంటిస్థలం విడిచి షాపు కట్టినందువల్ల ఆ వీధిపోటు ప్రతికూలతలు ఆ ఇంటి మొత్తానికి వర్తిస్తుందా? లేక షాపుకు మాత్రమే వర్తిస్తుందా? ఆ ఇంటిని కొనవచ్చా? ఒకవేళ కొంటే ఆ ఇంటికి ఎటువంటి ప్రతికూల ఫలితాలు ఉంటాయి? లేక షాపుకే వర్తిస్తుందా? తెలపండి.

జవాబు: ఉత్తర వాయువ్య వీధిపోటు మొత్తం స్థలానికి, ఇంటికీ, షాపుకీవర్తిస్తుంది. ఈ వీధిపోటు అనేక ప్రతికూల ఫలితాలనిచ్చే అవకాశం ఉంటుంది.

**36 గాయత్రీ మంత్రాలు**

వారి-వారి ఇష్టదేవతలను, గాయత్రీ మంత్రంతో నిత్యం స్మరించడం సర్వ కార్య సాఫల్యతకు హేతువు.

**25. నృశింహ గాయత్రి**

ఓం ఉగ్ర నృశింహాయ విద్మహే
వజ్ర నఖాయ ధీమహి
తన్నో నృశింహః ప్రచోదయాత్



### ఎన్ని ధనములో!

**ఎస్.ఎస్.శాస్త్రి - విశాఖపట్నం**

ప్రశ్న: నాకు తెలిసిన ఒక వ్యక్తి ఇంటివాస్తు బాగుంది. వ్యవసాయ భూములున్నాయి. కుటుంబం సంతోషంగానే ఉంది. కాని డబ్బుకి ఎప్పుడూ కటకటలాడుతూ వుంటారు. అన్నీ వుండి అతనికీ సమస్య ఎందుకు వస్తోంది? అతణ్ని ధనవంతుడనాలా? పేదవాడనాలా?

జవాబు: ధనం పన్నెండు విధాలు. వాటిలో 'డబ్బు' ఒకటి మాత్రమే. 1) వస్త్రాలు 2) శస్త్రాలు 3) పుస్తకాలు 4) ద్రవ్యం(డబ్బు) 5) ధాన్యాలు 6) భూమి 7) కుటుంబం 8) విద్య 9) పశువులు 10) వాటికలు (తోటలు) 11) భాండములు 12) భూషణములు- ఇవి పన్నెండు విధాలయిన ధనములు. అన్నీ అందరికీ వుండకపోవచ్చు. ఏ విధమయిన ధనం వున్నప్పటికీ అతణ్ని ధనవంతుడిగానే చెప్పుకోవాలి. ఆ ధనంతో మిగతా ధనాలు సంపాదించుకునే ప్రయత్నంలో గృహ వాస్తు అండదండలు కూడా అవసరమవుతాయి. అందుకే ఏమైనా వాస్తు సవరణలు అవసరమైతే సవరించుకొని ఆ వ్యక్తిని ముందుకు వెళ్లమనండి. మీరు పేర్కొన్న వ్యక్తి లాంటి వ్యక్తులు సమాజంలో అనేక మంది వున్నారు. ఈ సలహా వాళ్లందరికీ వర్తిస్తుంది.

**శ్రీరామచారి - హస్మత్‌పేట**

ప్రశ్న: మా ఇంటికి మెట్లు తూర్పు కాంపౌండు గోడకు 1II వదలి ఉత్తరం నుండి దక్షిణం వైపుగా మెట్లు ఎక్కి అటునుండే తిరిగి ఉత్తరం వైపుగా మేడ ఫ్లోర్ దిగుడు ఎక్కినట్లు కట్టబడి వుంది. ఇది సరైందా? ఉత్తర ఈశాన్య మూలకంటే పడమర వాయువ్యమూల 5II పెరిగింది. దీనిని సరిచేయాలంటే కాంపౌండ్ గోడకు ఎంత ఎత్తు వరకు కట్టాలి?

జవాబు: మీరు మెట్లు కట్టిన విధానం సరైందే. పెరిగిన ఉత్తర వాయువ్యాన్ని సరిచేసేటప్పుడు కట్టే ప్రహారీగోడ సాధారణ ఎత్తు అంటే దాదాపు 5 అడుగుల ఎత్తు కట్టవలసి ఉంటుంది. వదిలేసిన ఉత్తర వాయువ్య స్థలంలోకి వెళ్ళటానికి తలుపు/గేటు లాంటివేవీ అమర్చకూడదు. •

వాస్తువిద్వాన్ దంతూరి పండరినాథ్ పాఠకుల సమస్యలకు ఆది వారం 'వాస్తువార్త'లో సమాధానాలిస్తారు. ఈ క్రింది కూపన్ జతచేసి సమస్యలు పంపవలసిన చిరునామా: సాయిశ్రీ వాస్తు కన్సల్టెన్సీ, 3-2-4, కింగ్స్‌వే, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ 3

వాస్తువార్త

పూర్తి పేరు: ------------------------------------
పుట్టినతేదీ:-------------------- ఊరు: ---------------
జన్మనక్షత్రం:------------ తల్లిపేరు:-------------
--------- చిరునామా: ---------------------------


**మీకు కచ్చితమయిన జాతకం కావాలా!?**

కచ్చితమయిన గణాంకాల వలన కచ్చితమయిన జాతకం లెక్కకట్టవచ్చు.

కచ్చితమయిన గణాంకాలు మా దగ్గరున్నాయి.

మీరు చేయవలసిందల్లా...

మీ 1. పేరు 2. పుట్టినతేదీ 3. పుట్టిన సమయం 4. పుట్టిన ఊరు 5. రూ. 500/- డిడిని వాస్తు సాయి సేవాశ్రమ్ పేరిట తీసి వివరాలతో జత చేసి పంపించండి.

శ్రీ వాస్తుసాయి సేవా ఆశ్రమమ్
3-2-4, కింగ్స్ వే,
రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్- 500 003
ఫోన్: 27844677,27817446
మీ వివరాలు మాకు చేరిన పిమ్మట పరిశీలించిన తర్వాత మీకు జాతకాలు పోస్టులో పంపించబడతాయి.



వాస్తు విద్వాన్ దంతూరి పండరినాథ్
సాయిశ్రీ వాస్తు కన్సల్టెన్సీ
3-2-4, కింగ్స్‌వే, రాష్ట్రపతి రోడ్.
సికింద్రాబాద్ - 500 003.
ఫోన్ : (040) 27844677, 27817446
ఫ్యాక్స్ : (040) 27844677
Cell: 988 544 6501, 988 544 9458
E-il:saisrivastu@hotmail.com